## త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను

# అందుబాటులోకి తీసుకువస్తాం

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



లోపల పేజీలో

నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం | 25 మార్చి 2025 | పేజీలు 8

## నాణ్యతకు తూట్లు..

# మింగేది కోట్లు!



- నాశిరకంగా కంపసముద్రం రిజర్వాయర్ పనులు
- ఇష్టానుసారంగా నాశిరకపు గ్రావెల్ వాడిన వాగు ఇసుక
- వైసీపీ నాయకుల అండదండలతో నిర్మాణ పనులు
- పట్టించుకోని అధికారులు
- కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

ఆనం సంజీవరెడ్డి సోమశిల హై-లెవెల్ కెనాల్ పనులు నాశిరకంగా జరిగాయనడా నికి ఇదొక నిదర్శనం. పది కాలాలపాటు రిజర్వాయర్ తాగు, సాగునీరుకి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి నిర్మిస్తున్నప్పటికీ.. ఆ పనులను చేజిక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇష్టాను సారంగా వ్యవహరిస్తుండడంతో నాణ్యతకు తూట్లు పడుతున్నాయి. ఫలితంగా పనులు చేజిక్కించు కున్న కాంట్రాక్టర్లకు అధికారులకు మాత్రం కోట్లు రూపాయలు మింగుతున్నారనేది అర్థం పడుతుంది. దీంతో ఆ గ్రామస్తులు ఆవేదన పరుస్తున్నారు. ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక, చెబితే ఏమి ఇబ్బందు లకు గురి చేస్తారోనని భయపడుతూ జీవనం సాగిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి మర్రిపాడు మండలంలోని కంపసముద్రం రిజర్వాయర్ పన్నుల నాణ్యతలో డొల్ల స్పష్టంగా కనబడుతుంది.

– వివరాల్లోకి వెళితే..

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు ఆనం రామనారాయణ రెడ్డి ఆర్థిక శాఖలో పనిచేస్తున్న తరుణంలో మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాల్లోని మెట్ట ప్రాంతాలకు సాగు, తాగునీరు అందిం చేందుకు శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి నేటికీ ఏ ఒక్క పని పూర్తయిన సందర్భం లేదు. మండల పరిధిలోని

-మిగతా 2లో

# మానవత్వం చాటండి..

**ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోండి - తమవంతుగా సహాయం చేయండి**
**కూటమి ప్రభుత్వ సహాయం చేయాలని కుటుంబం వేడుకోలు**

విద్య, వైద్యం పరంగా సహాయంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన చేపట్టిన కార్యక్రమంలో ఇప్పటి వరకు ఎంతో మందికి సహాయంగా నిలిచి అందరి మన్ననలు పొందింది.



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన మన కుల బాంధవుడు చిన్నపాటి ఏసీ మెకానిక్‌గా పని చేస్తున్న అండ గుండ హరీష్ నాలుగు రోజుల క్రితం బైక్‌పై బుచ్చి నుండి నెల్లూరుకు వస్తున్న క్రమంలో రేబాల వద్ద యాక్సిడెంట్ జరిగింది. తలకి బలంగా దెబ్బ తగలడంతో ప్రస్తుతం నెల్లూరు అపోలో హాస్పిటల్ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు వెంటనే బ్రెయిన్ సర్జరీ చేయాలని, రూ.15 లక్షలు వరకు ఖర్చవుతుందని చెప్పారు. అయితే వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దీనస్థితిలో ఉంది. అందుకే వారు పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధి మునగపాటి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. సాయం కోసం అభ్యర్థించారు. ఐక్యతతో అందరం ఆ కుటుంబానికి అండగా ఉండి అండగుండ హరీష్ ను కాపాడి మన మంచి మనసును చాటుకుందాం.. అని కోరుతున్నాం. నెల్లూరు సహాయ నిధికి విరాళాలు పంపించేవారు ఏపీ పద్మశాలి యువసేన నెల్లూరు ప్రతినిధి మాగం వెంకటేశ్వర్లు 9948529108 నంబర్‌కు ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాల్సి ఉంటుంది. విరాళాలు అందించిన వారి వివరాలు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు గ్రూప్‌లో ప్రకటించనున్నట్లు చెప్పారు.

## వేణుగోపాలస్వామి

# ఆలయ పునర్నిర్మాణం

**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన**



నెల్లూరు మూలపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనంకు వేద మంత్రోచ్ఛరణలు, మంగళకర మేళ తాళాలలు, ఆలయ మర్యాదలతో అర్చక స్వాములు, ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.

వివరాలు 4లో

## టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో

# వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం తిరుమలలో జరుగుతోంది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశంలో టీటీడీ బోర్డు మెంబర్, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిఃరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025–26 వార్షిక బడ్జెట్ ను బోర్డు ప్రవేశపెట్టనుంది. గత ఏడాది రూ.5,141.74 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టీటీడీ ఈ ఏడాదికి దాదాపు రూ.5,400 కోట్లతో ప్రవేశ పెట్టనుంది. ఇప్పటికే సిద్ధం చేసిన 30కి పైగా అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించడంతో పాటు ఇతర పనులకు నిధుల కేటాయింపులపై సమావేశంలో తీర్మానాలు చేయనున్నారు.

## ఏపీపీఎస్సీ పరీక్షలకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

**డీఆర్వో విజయ్ భాస్కర్ రావు**

2లో



జిల్లాలో జరుగు ఏపీపీఎస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఉదయభాస్కర్ రావు తెలిపారు.


# ఏపీపీఎస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### డీఆర్ఓ విజయ్ భాస్కర్ రావు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగు ఏపీపీఎస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఉదయ భాస్కర్‌రావు తెలిపారు. ఈనెల 25 నుండి 27 వరకు నిర్వహించుచున్న ఏపీపీఎస్సీ కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్‌లోని అయాన్ డిజిటల్ సెంటర్, నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ, కావలిలోని విశ్వోదయ ఇంజనీరింగ్ కాలేజీ, ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ మొత్తం జిల్లాలో 4 సెంటర్లలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. రెండు వేల మందికి పైగా హాజరయ్యే ఈ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సరిపోవు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని, మహిళా పోలీసులను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి సెంటర్‌లో ప్రాథమిక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితిలో 108 అంబులెన్సు లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లకుండా తనిఖీ చేయాలన్నారు. పరీక్షలు సాఫీగా జరిగేందుకు ఇన్విజిలేటర్లు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కోరారు. సమావేశంలో ఏపీపీఎస్సీ ప్రతినిధి గిరిజారాణి, పరీక్షా కేంద్రాల కళాశాలల ప్రతినిధులు, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను త్వరగా పరిష్కరించాలి : జేసీ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వస్తున్న అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారు లను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరే ట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీతో పాటు డిఆర్వో ఉదయ భాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్‌డివో పిడి నాగరాజకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కారించాలన్నారు.

**అట్రాసిటీ బాధితులకు రాయితీలు త్వరగా ఇవ్వాలి :**

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అట్రాసిటీకి గురైన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా మంజూరు చేయాలని ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు జేసీకి వినతిపత్రం అందించారు. అట్రాసిటీకి గురైన ఎస్టీలు, షెడ్యూల్డ్ తెగల వారికి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, సంక్షేమ పథకాలు ఎలా తీసుకోవాలో కూడా తెలియని దయనీయ స్థితిలో వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని బాధితులకు అండగా నిలవాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని విన్నవించారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 309 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 138, మున్సిపల్‌శాఖకు సంబంధించి 33, సర్వేకు 30, పంచాయతీరాజ్‌శాఖకు 21, స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 9 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన జేసీ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నాణ్యతకు తూట్లు.. మింగేది కోట్లు !

*(మొదటి పేజీ తరువాయి)*



పడమటినాయుడుపల్లి, పొంగూరు, రాజులపాడు, కంప సముద్రం రిజర్వాయర్ల పనులు మొదట విడతల్లో జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు అటు.. ఇటు మారుతున్న తరుణంలో అక్కడక్కడ పనులు జరిగాయే తప్ప, ఏ ఒక్క పని పూర్తి కాలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కంపసముద్రం రిజర్వాయర్లు పనులను 600 కోట్లకు పైగా వెచ్చించి అప్పటికప్పుడు వేగవంతంగా ముఖ్యమంత్రిగా పని చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి స్క్రీన్ ప్లే ద్వారా ప్రారంభించి పనులను మొదలుపెట్టారు. అయితే అప్పటి ప్రభుత్వంలో వైసీపీ నాయకులే ఆ రిజర్వాయర్ పనులు చేజిక్కించుకోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విపరీతంగా ప్రభుత్వ భూముల్లోని నాశిరకపు గ్రావెల్‌ను, అటవీ ప్రాంతాల్లో దొరికే గలస గ్రావెల్‌ను, సమీపంలోనున్న బొగ్గేరు ఇసుకను వాడి చేతులు దులుపుకున్నారు. అధికారంలో ఉన్నందున అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఈ తంతు సజావుగా సాగింది. ప్రస్తుతం ప్రభుత్వం మారగానే పనులు కూడా నిలిచిపోయాయి. రిజర్వాయర్‌కు దగ్గర్లో ఉన్న కొండ ప్రాంతం నుంచి రాయిని తెచ్చి రివిట్‌మెంట్‌కు వాడారు. ఈ నేపథ్యంలో ఆ కట్ట ఎన్ని రోజులు నిలబడుతుందోనని గ్రామస్తులు ఆయా ప్రాంత ప్రజలు పెదవి విరుస్తున్నారు. అడిగే వారు లేకనే ఈ దుస్థితి నెలకొందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనప్పటికీ తొలి విడతలోని పనులు పూర్తి కాకుండానే చివరి రిజర్వాయర్‌ను నిర్మించడం ఏమాత్రం సమంజసం.. ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



**నాణ్యతకు తూట్లు ఇలా..**

కంపసముద్రం రిజర్వాయర్ పనులకు నాశిరకపు గ్రావెల్, వాగు ఇసుక వాడటంతో నాణ్యతకు తిలోదకాలు పలికినట్లు చెప్పవచ్చు. ఎక్కడపడితే అక్కడ రాయిని తెచ్చి రివీట్‌మెంట్‌కు వాడారు. దీంతో గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు కట్టకు వేసిన గ్రావెల్ కారిపోయి నెర్రెలు భారీగా దర్శనమిస్తోంది. వాగు ఇసుక వాడటం.. గ్రావెల్ కూడా నిలబడకపోవడంతో అప్పుడే కట్ట పరిస్థితి దయనీయంగా మారింది. కోట్లు వెచ్చించి నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ చేతివాటం వల్ల ఈ దుస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా ప్రోక్లెయిన్‌లు, లారీలను ఉపయోగించి సమీపంలోని ఇసుక దువ్వను వాడటంతో కట్ట పరిస్థితి అంతంత మాత్రంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

ఇక ఆనం సంజీవరెడ్డి సోమశిల హై-లెవెల్ కెనాల్ పనులు కూటమి ప్రభుత్వంలోనైనా నెరవేరుతుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.

### 'పీ4 సర్వే' వార్డు సభలకు

# పటిష్టమైన ఏర్పాట్లు చేయండి

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అత్యంత నిరుపేదలను గుర్తించి, వారికీ ఆర్థిక ఉన్నతి కల్పించేలా ప్రణాళికలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పీ4 సర్వే వార్డు సభ నిర్వహణకై ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సోమవారం తెలియజేశారు. ఈ మేరకు పీ4 సర్వే నిర్వహణకు నోడల్ అధికారుల నియమిస్తూ ఉత్తర్వులను కమిషనర్ జారీచేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో మంగళవారం నిర్వహిస్తున్న పీ4 సర్వే వార్డు సభల నిర్వహణ గురించి మొబైల్ వాహనాల ద్వారా డివిజన్ వ్యాప్తంగా ప్రచారం కల్పించాలని కమిషనర్ ఆదేశించారు.ప్రతి రెండు డివిజన్లకు ఒక నోడల్ అధికారిని నియమించి సభ నిర్వహణ ఏర్పాట్లతో పాటు సభను విజయవంతంగా పూర్తి చేసేందుకు గాను పూర్తిస్థాయిలో పర్యవేక్షకునిగా విధులను కేటాయించామని తెలిపారు. ఈనెల 30వ తేదీ ఉగాది నాటి నుంచి సర్వే కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. సర్వేలో భాగంగా వార్డు సచివాలయ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి సమాచారాన్ని సేకరించాలని, ఓటీపీ ద్వారా వారి ఆధార్ ను నిర్ధారించుకోవాలని తెలియజేశారు. సర్వే ద్వారా ఆర్థిక స్థితి, గృహంలోని మౌలిక సదుపాయాలు, తదితర వివరాలను సేకరించి ఆన్లైన్ చేయించాలని కమిషనర్ సూచించారు.

# బాధితుల సమస్యలను పరిష్కరించండి

### అడిషనల్ ఎస్పీ సౌజన్య ఆదేశం



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై తక్షణం స్పందించి పరిష్కార మార్గం చూపాలని అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్య పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో..**

వరికుంటపాడు పరిధికి చెందిన వ్యక్తిని ఆన్‌లైన్ ద్వారా పరిచయమైన దుర్గాభవానీ అనే మహిళ ఆమె స్నేహితులు కలిసి అనారోగ్యంగా ఉందని నమ్మించి హనీ ట్రాప్ ద్వారా 18 లక్షలు తీసుకొని, తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన వ్యక్తిని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో రాంరాజ్ కంపెనీ పేరుతో సతీష్, సురేష్ అనే ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు నమ్మించి, 67 అంకణాల తన స్థలంను ముత్తుకూరుకు చెందిన శకుంతలమ్మకు నకిలీ పత్రాలు సృష్టించి అమ్మేసినట్లు, తన స్థలంలో గోడకూడా కట్టేసినట్లు, విచారించి న్యాయం చేయాలన్నారు. కావలి రూరల్ పరిధికి చెందిన మహిళను, పూలదోరువులో శక్తి పూజలు చేస్తానని పవన్‌కుమార్, రజిని దంపతులిద్దరు కలిసి స్వామీజీగా చెప్పుకుంటూ, తనని శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నట్లు, చెప్పింది చెయ్యకపోతే నీ భర్తకు హాని కలిగేలా చేస్తానని బెదిరిస్తున్నట్లు, అతని నుండి రక్షించి, న్యాయం చేయాలని కోరారు. టిపి గూడూరు పరిధికి చెందిన వ్యక్తిని, తన బిడ్డకి ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ సీట్ ఇప్పిస్తానని, ఏజెంట్ రవితేజ అనే అతను నమ్మించి 21 లక్షలు నగదు తీసుకొని, కాలేజీలో ఫీజు కట్టలేదని, మోసపోయామని, విచారించి న్యాయం చేయాలని కోరారు. రూరల్ డిఎస్పీ గట్టమనేని శ్రీనివాస రావు, మహిళా స్టేషన్ డీఎస్పీ రామారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సీపీఎం మహా ధర్నా

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక బాలాజీ నగర్‌లోని డాక్టర్ రామచంద్రరెడ్డి భవన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో గడచిన 20రోజుల నుండి సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు 54 వార్డులలో నిర్వహించడం జరిగిందని అన్నారు. యాత్రల సందర్భంగా ప్రజలు అనేక సమస్యలు సీపీఎం కార్యకర్తలు, నాయకుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కుళాయిలలో కలుషిత నీరు సరఫరా అవుతుండడం, దోమలు స్వైర విహారం, పారిశుద్ధ్యం డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండడం లాంటి చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారంగా ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. నగర పాలకులు అధికారులు ప్రజా సమస్యలు సంక్షేమం గాలికి వదిలేసి ఇంటి పన్నులు, కొళాయి పన్నులు భారీగా విధించడం, ఖజానా నింపుకోవడం యూజర్ చార్జీల పేరుతో మరిన్ని భారాలు మోపడం పై దృష్టి పెట్టి ఉన్నారని అన్నారు. ప్రజలపై దౌర్జన్యాలు, వేధింపులు చేస్తున్నారని అన్నారు. కార్పొరేషన్ అధికారుల, పాలకుల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని డిమాండ్ చేస్తూ మార్చి 25




మంగళవారం ఉదయం 10గంటలకు బారాషాహీద్ రొట్టెల పండగ గ్రౌండ్ నుండి భారీ ర్యాలీ.. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట 'మహా ధర్నా' కార్యక్రమాన్ని ప్రజలతో కలిసి నిర్వహించబోతున్నామని అధిక సంఖ్యలో పాల్గొని ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అయినా వైఖరిలో మార్పు రాకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ బి.కే.పెంచల నరసయ్య, షేక్ అజీజ్, నగర రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, కే.సతీష్, బీపీ నరసింహ మట్టిపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై బుచ్చి కమిషనర్ కువినతి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి నగర పంచాయతీలో పలు సమస్యలపై పలువురు సీపీఎం నాయకులు, బాధితులు సీపీఎం పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమిషనర్ బాలకృష్ణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ.. పట్టణంలోని మంగళకట్ట జగనన్న కాలనీలో 50కు పైగా పక్కాగృహాలు పూర్తి నిర్మాణానికి నోచుకోక ఉన్నాయన్నారు. ప్రభుత్వం వారు గృహ నిర్మాణాలకు నోచుకోని వారికి వారి గృహాల నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటే 75వేల రూపాయల నుంచి, లక్ష రూపాయల దాకా మంజూరు చేస్తారని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలోని వారంతా కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తుంటారు. కనుక గృహ నిర్మాణ పనులను ప్రభుత్వం వారే కాంట్రాక్టర్‌ను ఏర్పాటు చేసివారి గృహాలను పూర్తి చేసి ఇవ్వాలని సీపీఎం పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు. ఈ కాలనీలో మంచినీటి కొరత, డ్రైనేజీ కాలువలు సదుపాయం లేక కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని పరిష్కరించా లన్నారు. పట్టణంలో ప్రధాన సమస్యగా దోమల బెడద ఎక్కువగా ఉందని వెంటనే నివారించే దశగా చర్యలు చేపట్టాలని కమిషనర్ బాలకృష్ణకు ఆయన తెలియజేశారు. సీపీఎం నాయకుల వినతిపత్రాన్ని స్వీకరించిన ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్షులు కొమ్మి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు దత్త శ్రీ కోటయ్య, సీపీఎం నాయకులు ఖాదర్ బాషా, మునీర్ అహ్మద్, పడవల సుబ్రహ్మణ్యం, నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం దగా

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని కూటమి ప్రభుత్వంలోని మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను దగా చేస్తుందన్నారు. జిల్లాలో సుమారు 600 ఎకరాల్లో వరి ధాన్యం పండిందని సుమారు 18లక్షల పుట్ల ధాన్యం రైతులు పండించారు. ప్రభుత్వం ఇప్పటివరకు 15వేల టన్నులు మాత్రమే రైతుల నుండి కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. మిగిలిన దాన్యం మిల్లర్లు, దళారులు రైతులు నుండి తక్కువ ధరకు కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా ఉన్నాయని ఈ కేంద్రాల్లో గోతాలు లేకపోవడం రైతులకి ట్రాన్స్‌పోర్ట్‌కి లారీలు ఏర్పాటు చేయకపోవడం తదితర ఇబ్బందులను తట్టుకోలేక దళారులకు అడ్డంగా అమ్ముకున్నారన్నారు. రైతుల సుమారు 3వేల నుండి 4వేల రూపాయల వరకు పుట్టి ధ్యానానికి నష్టపోయారన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి రైతు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటామని జాయింట్ కలెక్టర్ చెప్పించింది అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని క్వింటాకి 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లా రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ.. జిల్లాలో సుమారు రైతాంగం 500కోట్ల రూపాయల వరకు నష్టపోయిందన్నారు. జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం గోతాలు, లారీలు సిద్ధం చేశాయని ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం దళారులను కాపాడేందుకు ప్రయత్నిస్తుందని రైతులను నెట్టేట ముంచిందన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం మాట్లాడుతూ.. ఈ బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సుమారు 9 ఎకరాల్లో వరి సాగు సాగిందని తెలిపారు. సుమారు 27 వేల టన్నులు దాన్యం పండిందని కానీ కొనుగోలు కేంద్రాల ద్వారా 3వేల 200 టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని, రైతులు మిల్లర్లకు అడ్డంగా అమ్ముకున్నార




న్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు, బిళ్ళ రఘురామయ్య, షేక్ జానీబాషా, గరికపాటి సురేష్, చల్లకొలుసు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### అమృత్ స్కీమ్ అమలుపై రాజ్యసభలో..

# ప్రశ్నించిన బీద మస్తాన్ రావు యాదవ్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ సమాధానమిస్తూ.. అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (అమృత్) 25 జూన్ 2015న ప్రారంభించబడిందని, ఎంపిక చేయబడిన 500 నగరాలు (15 విలీన నగరాలు సహా 485 నగరాలు), దేశవ్యాప్తంగా ఉన్న పట్టణాలలో నీటి సరఫరాబీ మురుగునీటి పారుదల, సెప్టేజ్ నిర్వహణబీ తుఫాను నీటి పారుదలబీ పచ్చని ప్రదేశాలు, ఉద్యానవనాలు రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతాలు (యుటీలు) నివేదించిన ప్రకారం, ఆమోదించబడిన ప్రణాళికల ప్రకారం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. అమృత్ కింద, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులకు రూ.1,056.62 కోట్ల కేంద్ర సహాయం (సీఏ)కి గాను ఇప్పటివరకు రూ.1,049.89 కోట్లు విడుదల చేయబడ్డాయి. విడుదల చేసిన మొత్తం సీఏలో, గత మూడు సంవత్సరాలలో ప్రాజెక్టులకు రూ.183.5 కోట్లు విడుదల చేయబడ్డాయని పేర్కొన్నారు. అదేవిధంగా, అమృత్ కింద నెల్లూరు జిల్లాలో ఇదివరకే 9 పనులు 64.88 కోట్లతో పూర్తి కాబడినవని, రెండు డ్రైనేజీ ప్రాజెక్టులు మరియు రెండు మురుగునీటి పారుదల/సెప్టేజ్ నిర్వహణ ప్రాజెక్టులు 138.49 కోట్లతో నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం జరుగుచున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిన విధంగా వాటిని సెప్టెంబర్ / డిసెంబర్, 2025 నాటికి పూర్తి చేస్తామని తెలియజేశారు.

### మైపాడులో రోడ్ల నిర్మాణంలో లోప భూయిష్టం నాసిరకం

# ఇష్టారాజ్యాంగం వ్యవరిస్తున్న కాంట్రాక్టర్

- ఎమ్మెల్యే చొరవ తీసుకొని నాణ్యమైన రోడ్డునిర్మాణానికి కృషి చేయాలి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం మైపాడు గ్రామంలో ఇటీవల రూ.48కోట్లతో రోడ్లనిర్మాణ విస్తరణపనుల లోపాల నాసిరకం నిర్మాణాలపై స్థానిక ప్రజలు తమ ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం పాత్రికేయుల దృష్టికి తెచ్చారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిమైపాడు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణంలో సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. వేసిన రోడ్డు 48 రోజులకే పగుళ్లు వచ్చి బీటలు బారిందన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే వెంటనే స్పందించి విస్తరణ రోడ్డు పనులు నాణ్యమైన పద్ధతిలో నిర్మించేందుకు చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. మొదటినుంచి మైపాడు రోడ్డు విస్తరణ పనులపై సర్వత్ర విమర్శలు వినవస్తున్న తరుణంలో సంబంధిత అధికారులు మౌనంగా ఉండడాన్ని మైపాడు ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంపల అనిల్ కుమార్, దేవరపల్లి పరంధామ రెడ్డి, వంగర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి శుద్ధ యంత్రాలు అందజేత

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మోడల్ అంగన్వాడి కేంద్రాలకు నీటి శుద్ధి యంత్రాలును సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని పద్మజాకుమారి అంగన్వాడి కార్యకర్తలకువాటర్ క్యాన్లను అందజేశారు. సందర్భంగా సీడీపీఓ పద్మజాకుమారి మాట్లాడుతూ.. సక్షం అంగన్వాడి, పోషణ్ 2.0 సమీకృత పోషకాహార కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు పరిధిలోని 17 మోడల్ అంగన్వాడి కేంద్రాలకు వాటర్ ప్యూరిఫైడ్ యంత్రాలు వాటర్ క్యాన్ అందించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు శుభ్రమైన మంచినీరు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సక్షం అంగన్వాడి, పోషణ్ 2.0 అనేది సమీకృత పోషకాహార మద్దతు కార్యక్రమం అన్నారు పిల్లలు కౌమార దశలో ఉన్న బాలికలు గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల్లో పోషకాహార లోపం గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారం అంగన్వాడి కేంద్రాల్లో



అందించడం జరుగుతుందన్నారు. మహిళ, శిశు అభివృద్ధి లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాల్లోని సిబ్బంది పని చేయాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు షకీలా, శ్రీదేవి, సుజాత, హైమావతి, విజయలక్ష్మి, కార్యాలయపు సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ నారాయణమ్మ, డీఈవో సుధాకర్, బీపీసీ సురేష్, శారద, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- 8 అనుకూల సంస్థలకే రూ.28,210 కోట్ల విలువైన పనులు
- మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల నుంచి 8 శాతం కమీషన్లు
- రాజధాని పేరుతో నిర్మాణ పనుల్లో భారీ అక్రమాలు
- అధిక రేట్లకు పనులను కట్టబెడుతున్న చంద్రబాబు
- ప్రతిగా వారి నుంచి కమీషన్లు దండుకుంటున్నారు
- కూటమి పాలనలో అవినీతి వ్యవస్థీకృతం
- మాజీ మంత్రి కాకాణి ఆరోపణ

# అమరావతి కాంట్రాక్టుల్లో భారీ అవినీతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అమరావతి రాజధానిలో జరుగుతున్న పనుల్లో కూటమి సర్కార్ భారీ అవినీతికి తెర తీసిందని వైయస్‌ఆర్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు తనకు అనుకూలమైన 8 సంస్థలకే 59 ప్యాకేజీల కింద మొత్తం రూ.28,210 కోట్ల విలువైన పనులను కట్టబెట్టారని అన్నారు. వీటికి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల కింద ఇచ్చే రూ.2821 కోట్ల నుంచే 8 శాతం కమిషన్లుగా దండుకుంటున్నారని మండిపడ్డారు. తన అవినీతికి అడ్డం వస్తాయనే ఉద్దేశంతోనే గత ప్రభుత్వంలో వైయస్ జగన్ తీసుకువచ్చిన రివర్స్ టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూ విధానాలను పూర్తిగా తొలగించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దోచుకోవడం, దాచుకోవడం అనే విధానాన్ని అనుసరిస్తోంది. ప్రజాధనంను పెద్ద ఎత్తున లూటీ చేస్తోందని గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పారదర్శక విధానాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. తాజాగా రాజధాని అమరావతి పనుల్లో వేల కోట్ల రూపాయల దోపిడీకి చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. తమకు అనుకూలమైన సంస్థలను ఎంపిక చేసుకుని, వాటికి అధిక రేట్లకు టెండర్లను కట్టబెట్టడం, వారికే మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల కింద పెద్ద ఎత్తున నిధులను విడుదల చేయడం, దాని నుంచి తిరిగి కమీషన్లను దండుకోవడంను ఒక వ్యవస్థీకృత విధానంలాగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఒక చేత్తో అడ్వాన్‌లను ఇవ్వడం, మరోచేత్తో వారి నుంచి కమీషన్లను అందుకోవడం కూటమి ప్రభుత్వ కొత్త పాలసీగా కనిపిస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబు పాలన అంటేనే దోచుకోవడం. ప్రారంభంలో రాష్ట్ర రాజధాని పేరుతో అందరి దృష్టి మళ్ళించి అమరావతి ప్రాంతంలో తాను, తన బినామీలతో కారుచౌకగా భూములను ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా కొనుగోలు చేశారు. ఇప్పుడు ఆ భూముల విలువ వందరెట్లు పెరిగాయి. చంద్రబాబు, ఆయన బినామీలు అపర కుబేరులుగా మారారు. అలాగే అమరావతి నిర్మాణం అంటూ 2014-19 మధ్యన చంద్రబాబు షాపూర్జీ-పల్లోంజీ సంస్థకు వేల కోట్ల రూపాయల పనులు అప్పగించారు. ఈ సంస్థ నుంచి కమిషన్లు వసూలు చేసిన చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని సాక్ష్యాధారాలతో సహా ఆదాయ పన్ను అధికారులు పట్టుకున్నారు. ఇప్పుడు అదే వ్యక్తి కూటమి ప్రభుత్వంలో రాజధాని పనుల్లో చక్రం తిప్పుతున్నారని ఆరోపించారు. అలాగే పోలవరం హెడ్ వర్క్స్ జలవిద్యుత్ కేంద్రం పనులను నవ యుగ కంపెనీకి 4.8శాతం అధిక రేట్లతో రూ. 3216 కోట్ల రూపాయలకు కట్టబెట్టారు. ఇప్పుడు మళ్ళీ అదే రీతిలో కాంట్రాక్ట ర్లను అడ్డుపెట్టి ఖజానాను దోచుకునేందుకు సిద్ధపడ్డారు. వైసీపీ ప్రజాధనాన్ని కాపాడేందుకు ప్రవేశపెట్టిన పారదర్శక విధానాలకు కూటమి ప్రభుత్వం పాతర వేస్తోంది. తాజాగా రాజధాని ముంపు నివారణ, రహదారుల నిర్మాణానికి ఏడీసీఎల్ ద్వారా 37 ప్యాకేజీలకు రూ.10,696 కోట్లకు టెండర్లు పిలిచారు. రూ.16,463 కోట్ల వ్యయంతో 22 ప్యాకేజీల కింద 34 వేల ఎకరాల్లో ప్లాట్ల అభివృద్ధి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, జడ్జిల భవనాల కోసం సీఆర్‌డీఏ ద్వారా టెండర్‌లను పిలిచారు. మొత్తం 59 ప్యాకేజీలకు గానూ రూ.27,160 కోట్లు విలువైన పనులకు టెండర్లు పిలిచారు. వీటికి 3.94 నుంచి 4.34 శాతం అధికంగా దాదాపు 1,049 కోట్ల భారం మోపుతూ రూ.28,210 కోట్లుకు ఆ కాంట్రాక్ట్‌లను ఖరారు చేయడం జరిగింది. రాజధానిలో రైతుల నుంచి 34 వేల ఎకరాల్లో ప్లాట్ల అభివృద్ధికి 18 ప్యాకేజీల కింద సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. రూ. 14887 కోట్లకు పనులను కాంట్రాక్టర్‌లకు అప్పగించింది. జీఎస్టీఈ, సీనరేజీ, న్యాక్‌లను అదనంగా చెల్లిస్తామని చెప్పింది. ఈ మూడింటిని కలుపుకుంటే దాదాపు రూ.17 వేల కోట్లకు పనుల విలువ పెరుగుతుందని చెప్పారు. చంద్రబాబుకు సన్నిహితమైన 8 సంస్థలకే మొత్తం పనులను కట్టబెట్టారు. ఎన్‌సీసీ సంస్థకు రూ.6124 కోట్లు, బీఎస్ ఆర్‌కు రూ.6214 కోట్లు, ఆర్వీఆర్ సంస్థకు రూ.6031కోట్లు, మెగాసంస్థకు రూ.7022 కోట్లు, ఎంవీఆర్ సంస్థకు రూ.796 కోట్లు, ఎల్‌అండ్‌టీకి రూ.809 కోట్లు, కెఎంవి సంస్థకు రూ.429 కోట్లు, బిఎస్పిసీఎల్ సంస్థకు రూ.779 కోట్ల విలువైన పనులను అప్పగించారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాజధాని పనుల్లో జరుగుతున్న అవినీతిని సహించేది లేదన్నారు. తక్షణమే గతంలో ఉన్న రివర్స్‌టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూ విధానాలను పునరుద్ధరించాలి. మొబిలైజేషన్ అడ్వాన్స్ విధానాన్ని రద్దు చేయాలి. అవినీతిరహితంగా టెండర్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను

# అందుబాటులోకి తీసుకువస్తాం

**మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను త్వరలో అందుబాటులో తీసుకువస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 165 కోట్ల హట్కో నిధులతో మిగిలిపోయిన 10 శాతం పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.గతంలో 5 వేల రూపాయలు ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఫీజును ముఖ్యమంత్రితో మాట్లాడి కేవలం ఒక్క రూపాయి తీసుకునేలా ఒప్పించడం జరిగిందన్నారు. ఇది నెల్లూరు ప్రజలకు ఒకరకంగా శుభవార్తని నెల్లూరు నగరాన్ని దేశంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని మంత్రి చెప్పుకొచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదమైన ఆనందాన్ని అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.సోమవారం వేకువ జామునే మంత్రి నారాయణ నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్, సూబేధార్ పేట, సంతపేట, రంగనాయకులపేట, ఇసుక డొంక, ఆనకట్ట రోడ్డు లోని మున్సిపల్ పాఠశాల, ఉర్దూ పాఠశాల లను సందర్శించి తిక్కన పార్కులో మీడియాతో మాట్లాడారు. ఆయా పాఠశాలల్లోని ఆటస్థలాలను పరిశీలించి, అనువైన చోట షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఉదయపు నడకదారులతో మాటమంతీ కలిపారు. రంగనాయకులపేటలోని తోపుడుబండ్ల వ్యాపారులు, టిఫిన్ అంగళ్ళ వారితో కలిసిపోయి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఉదయాన్నే ప్రజల చెంతకు చేరి వారితో మమేకమై వారికి కావాల్సిన అవసరాలు తెలుసుకుంటూ ముందుకు సాగిన మంత్రిని చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ సూచనలతో ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో ప్రతి తరగతికి ప్రత్యేక గది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రం లోని అన్ని మున్సిపల్ పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో పార్కుల అభివృద్ధి, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ప్రజల అవసరాలను నేరుగా వారి ద్వారానే తెలుసుకునే ప్రయత్నం లో భాగంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలను అన్ని పార్కులను సందర్శించామని ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. నెల్లూరులోని అన్ని మున్సిపల్ పాఠశాలలను ఆధునికరించి రాష్ట్రంలోనే ది బెస్ట్‌గా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే జూన్‌లో పాఠశాలలు రీఓపెన్ చేసే నాటికి అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. అలాగే ప్రతి పార్కులో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా వచ్చేనెలలో నగరంలోని అసంపూర్తిగా మిగిలిపోయిన భూగర్భ డ్రైనేజీ పనులు పునః ప్రారంభిస్తామన్నారు. దాదాపు రూ.1200 కోట్ల వ్యయంతో పూర్తి చేస్తున్న భూగర్భ డ్రైనేజీ కనెక్షన్‌ను కేవలం ఒక రూపాయికే ప్రజలకు అందిస్తున్నామన్నారు. నెల్లూరును దోమలు లేని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ఈ విధమైన అభి వృద్ధి పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, ఇతర అధికారులు, స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణం

**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన**

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలపేట లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనంకు వేద మంత్రోచ్చరణలు, మంగళకర మేళతాళాలలు, ఆలయ మర్యాదలతో అర్చకస్వాములు, ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వేణుగోపాల స్వామివారిని, ఉప ఆలయాలను మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతపురం మంత్రి ఆనం మాట్లాడుతూ నెల్లూరులో మూలపేటలోని గొప్ప ప్రాశస్త్యం ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించామని, దీనిని అందరి సహకారంతో ఆయల పూర్వవైభవానికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.నగరంలోని మూలాపేట లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పాలకమండలి సమావేశాన్ని మంత్రి అధ్యక్షతన సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ఐదు కుటుంబాలకు చెందిన వారసులు వంశపారపర్యంగా ఆలయ ధర్మకర్తలుగా పనిచేస్తున్నారన్నారు. గతంలో ఎంతో వైభవంగా భక్తులతో ఆలయం కళకళలాడిరదని, ఆలయంలోని సత్రాల్లో వివాహాలు కూడా అధిక సంఖ్యలో జరిగేవన్నారు. అద్దాల మండపంలో వివాహానికి చాలా డిమాండ్ ఉండేదన్నారు. నేడు ఆ పరిస్థితి లేదని, భక్తుల సంఖ్య తగ్గి ఆలనాపాలనా కరువైందన్నారు. ఈ విషయమై ఆగమశాస్త్ర పండితులను సంప్రదించగా ఆలయ ముహూర్తబలం తగ్గడం వలన ఇలా జరగొచ్చని, తిరిగి మంచి ముహూర్తబలంతో ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన, పూజా కార్యక్రమాలు చేపట్టడం వలన ఆలయ పూర్వవైభవం తీసుకురావచ్చని సూచించినట్లు చెప్పారు. పీఠాధిపతుల ఆశీస్సులు, ఆగమశాస్త్ర పండితులు, ఆలయ పాలకమండలి సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారాయణ సూచనలు, సలహాలతో వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. మా కుటుంబానికి ఈ ఆలయంతో ఎంతో అనుబంధం వుందన్న మంత్రి, దేవాదాయశాఖ మంత్రిగా ఆలయ అభివృద్ధికి చర్యలు మొదలుపెట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో 76 ఆలయాల పునర్నిర్మాణానికి 143 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆలయాల పునర్నిర్మాణం నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. సోమశిలలో సోమేశ్వరాలయం పునర్నిర్మాణానికి శృంగేరి పీఠాధిపతి వారిచే శంకుస్థాపన చేసి ఆశీస్సులు అందించారని, వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమం కూడా పీఠాధిపతుల సమక్షంలో నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే దేవాదాయ శాఖ స్తపథులు, చీఫ్ ఇంజనీర్లు ఆలయాన్ని పరిశీలించి మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు చెప్పారు. ఆలయ పాలకమండలి తీర్మానం ఆమోదించి దేవదాయశాఖకు పంపిన వెంటనే, తదుపరి టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు మొదలుపెట్టనున్నట్లు మంత్రి వివరించారు. వేణుగోపాలస్వామి ఆలయానికి భారీగా ఆస్తులు వున్నప్పటికీ నిర్వహణ లోపం, అలసత్వం వల్ల ఆలయ ఆదాయం తగ్గిపోయిందన్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న ఆలయాల ఆస్తులకు సంబంధించి త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో సమావేశం ఉందని, ఈ సమావేశంలో ఆలయాల లీజులకు సంబంధించి కొత్త పాలసీ రూపొందించే అవకాశం వుందన్నారు. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం మినహా అన్ని ఆలయాల్లో ఆస్తుల పరిరక్షణ, భవనాలు, గదుల లీజులు, ఆదాయాన్ని ఆలయాల నిర్వహణకు వినియోగించడం, ఉత్సవాల నిర్వహణ మొదల్కెన అంశాలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి సహకారంతో వేణుగోపాలస్వామి ఆలయ పూర్వవైభవానికి కృషి చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. సమావేశంలో ఆలయ పాలకమండలి చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, కమిటీ సభ్యులు మన్నెం లక్ష్మీనాథ్‌రెడ్డి, తుమ్మల సుమన్ తేజారెడ్డి, ఆనం చంద్రశేఖరరెడ్డి, దేవాదాయ శాఖ ఆర్‌జేసీ ఆజాద్, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలి

● మాదకద్రవ్యాల వినియోగంతో యువశక్తి నిర్వీర్యం




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగార్జున ఇంగ్లీష్ స్కూల్ చీఫ్ అడ్వైజర్ అన్నం సుబ్బారావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం – అక్రమ రవాణా వ్యతిరేకంగా శనివారం పొదలకూరు పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో నెల్లూరుకి చెందిన సోషల్ అవేర్నెస్ అండ్ డెవలప్మెంట్ ఏజెన్సీ (సదా) ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువశక్తి కీలక పాత్ర పోషిస్తుందని, అయితే మాదకద్రవ్యాల వినియోగం వలన ఆ యువశక్తిలో కొంత నిర్వీర్యం కావడం బాధాకరమన్నారు. డ్రగ్స్ మాయలో పడి యువత వారి శక్తియుక్తులను వృధా చేసుకోవద్దని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాల వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని సూచించారు. అన్ని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదా స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.నౌరాజ్, రీసోర్సు పర్సన్ ఎ.చంద్రశేఖర్, టీచర్స్ పాల్గొన్నారు.

# క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి : విశ్రాంత డీఎం అండ్ హెచ్ఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** విపరీతమైన దగ్గు ఛాతిలో నొప్పి తలనొప్పి నీరసం జ్వరం అలసట ఆకలి లేకపోవడం బరువు తగ్గడం రాత్రివేళ చెమట పట్టడం లక్షణాలు కన్పించినట్లయితే రోగి నిర్లక్ష్యం చేయకుండా తగిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలనీ నిర్లక్ష్యం చేసినట్లయితే ఆ వ్యాధి ప్రాణాంతకం అవుతుందని విశ్రాంతి డీఎం అండ్ హెచ్ఓ కే మాశిలామని తెలిపారు సోమవారం జాతీయ క్షయ వ్యాధి నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మాశిలామని వైద్యశాలలో రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు వారాల కంటే ఎక్కువగా దగ్గు వస్తూ ఉంటే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలలో గల్లా పరీక్షతో పాటు మరికొన్ని పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం క్షయవ్యాధి చాప కింద నీరులా విస్తరిస్తున్నోందని తెలిపారు. చెడు అలవాట్ల కారణంగా ఈ వ్యాధి మరింత విజృంభిస్తుందన్నారు. వ్యాధిగ్రస్తుల తుంపర్ల కారణంగా కొందరు ఆరోగ్యవంతులకు కూడా ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి వల్ల అనేకమంది మృత్యువాత పడుతున్నారన్నారు. సకాలంలో వ్యాధిని గుర్తించి తగిన చికిత్స పొంది ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయవ్యాధి నివారణకు మందులను కూడా ఉచితంగా అందిస్తుందన్నారు. వ్యాధిగ్రస్తులు ఈ మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. వ్యాధి పట్ల నిర్లక్ష్యం చేస్తే మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. వెన్నుముక మెదడు త్వరలో పై గర్భసంచి ఎముకలు కీళ్ళపై క్షయ వ్యాధి వ్యాపిస్తే ప్రాణాలను ఆశ వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించి వ్యాధి నుండి కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు పుట్టిన వెంటనే బీసీజీ టీకా వేయించాలన్నారు. మెదడు దగ్గర చంకల్లో గడ్డలు దూరంగా ఉంటే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ సిబ్బంది శాలిని, దీన మల్లికార్జున, కీర్తన, ప్రేమలీల, సుజిత్ తదితరులున్నారు.

# వీధినపడిన 2వేల మంది షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పొదలకూరు కోవూరు షుగర్ ఫ్యాక్టరీలలో 2వేల మంది కార్మికులకు బకాయిలు చెల్లించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు లేబర్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ గౌస్‌లను కలిసి డిమాండ్ చేశారు. పొదలకూరు షుగర్ ఫ్యాక్టరీనిచట్ట వ్యతిరేకంగా యాజమాన్యం 2019లో మూసేస్తే 428 మంది కార్మికులు వీధిన పడ్డారు. 120 మంది కార్మికులు లేబర్ కోర్టును ఆశ్రయించి నాలుగు కోట్లు బకాయిలు చెల్లించమని ఆదేశాలు పొందారు. గత ఐదు సంవత్సరాలుగా యాజమాన్యం లేబర్ కోర్ట్ ఆదేశాలను ధిక్కరిస్తూ ఉంది. ఆర్ఆర్ యాక్ట్ అమలు చేయడంలో రాజకీయ ఒత్తిడికి లొంగి కార్మికుల జీవితాలతో చెలగాడ మారుతున్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో 1600 మంది కార్మికులు పనిచేశారు. మూడు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు 108కోట్లు ప్రభుత్వం కేటాయించగా కేవలం ఫ్యాక్టరీ కార్మికులకు చెందాల్సిన 23కోట్ల రూపాయలు ఆనాటి పాలకులు ఆ నిధులను మళ్లించుకున్నారు. జిల్లాలో 2వేల కుటుంబాలు ఈ వేతనాల కొరకు ఎదురుచూసి అనేకమంది మరణించడం వృద్ధాప్యం రావడం ఏ పని చేయలేకపోవడం వలన ఆర్థిక సమస్యలలో ఆ కుటుంబాలు అల్లాడుతున్నాయి. ప్రస్తుత ఓటమి ప్రభుత్వం కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐనకోట రఘురామయ్య, నరాల సుబ్బారెడ్డిలో పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు

**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** హత్య ప్రయత్నం కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సిఐ కోటేశ్వరరావు తెలిపారు. 22వ తేదీ రాత్రి రావూరు వారి వీధిలో దిలీప్ కుమార్ జైన్ ఇంటిపై ముద్దాయిలు దాడికి పాల్పడి గన్ తో బెదిరించడం జరిగిందన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజ్ మల్ హితేజ్ జైన్ అలియాస్ జతిన్ అలియాస్ హితేష్ కుమార్ జైన్, పచ్చా వంశీ, రాళ్లపల్లి భరత్, చేవూరి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజా, శేఖర్ సందీప్, తన్నీరు కిషోర్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. పిస్టల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సి.కోటేశ్వరరావు తెలిపారు.

# బొలెరో వాహనం బోల్తా



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** అరటిపండు లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడింది. ఈ ఘటన మండలంలో చోటు చేసుకుంది. అరటికాయల లోడు తో పోరి మావిళ్ళ నుండి కందుకూరు వెళుతుండగా రామాపురం భోగ్యం వారి పల్లి మధ్యలో టైర్ పగలడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# ప్రసవాలకు నిలయంగా మర్రిపాడు ఆరోగ్య కేంద్రం



**మర్రిపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్భిణీల వైద్య పరీక్షలకు, ప్రసవాలకు నిలయంగా మారిందని చెప్పవచ్చు. మర్రిపాడు ఆరోగ్య కేంద్రం 24 గంటలు పని చేస్తున్నందున ఏ సమయంలో వచ్చి నటువంటి కేసులను పరిగణలోకి తీసుకొని ప్రసవాలకు, గర్భిణీలకు చికిత్సలను చేస్తున్నడంతో మెట్ట ప్రాంత ప్రజలకు కొండంత ధైర్యాన్ని ఇస్తోంది. అందుకు నిదర్శనం సోమవారం ఆరోగ్యకేంద్రం నందు 3వ కాన్పులో బాబుకి(3కేజీ) జన్మనిచ్చింది. ఈ బాలింత అల్లంపాడు గ్రామానికి చెందిన ఇర్ల ప్రవంతి (25). దూర ప్రాంతాలకు వెళ్లకుండా మండల ప్రాథమిక వైద్య కేంద్రంలో గర్భిణీలకు అన్ని రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. అలాగే మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలా కాన్పులకు అన్నిరకాల శాస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# మర్రిపాడులో తప్పిన పెను ప్రమాదం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు లో భారత్ పెట్రోల్ బంకు వద్ద బద్వేలుకు వెళ్ళు రహదారిలో సోమవారం పెను ప్రమాదం తప్పింది. చెన్నై నుంచి ఢిల్లీకి ఇండియన్ ఆయిల్ కంపెనీకి చెందిన యంత్రాలను తీసుకెళ్తున్న లారీలకు కేబుల్ వైర్లు తగలడంతో ఓ విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగి జాతీయ రహదారిపై పడింది. ఆ సమయంలో వాహన రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భారీ వాహనాలకు సంబంధించి హైవేలపై తిరగటం పట్ల తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

# క్షయవ్యాధి దినోత్సవ సందర్భంగా ర్యాలీ




**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా చేజర్ల మండలంలోని చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదురుపల్లిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంను సందర్శించారు. విద్యార్థులకు క్షయ వ్యాధి లక్షణాలను నిర్మూలన పద్ధతులను గురించి వివరించారు. వరల్డ్ టీబీ డే సందర్భంగా టిబి హరేగా దేశ్ జీతేగా నినాదంతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపల్ శైలజ కుమారి, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శివాకల్పన, హెచ్ఈఓ కలసపాటి వెంకట సుబ్బయ్య, ఆరోగ్య సహాయకులు కందెల శ్రీనివాసులు, ఏఎన్ఎం సుప్రజలకు సోమవారం జాతీయ క్షయవ్యాధి దినోత్సవంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన జాతీయ క్షయ వ్యాధి దినోత్సవంలో భాగంగా క్షయవ్యాధి నిర్మాణంలో విధుల పట్ల అంకితభావంతో పని చేసినందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుజాత, జిల్లా క్షయ కుష్టు ఎయిడ్స్ నియంత్రణ అధికారి షేక్ ఖాదర్ వలీ చేతుల మీదుగా ప్రసంసా పత్రాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిహెచ్‌సి సిబ్బంది ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'శక్తి' యాప్ ఆవశ్యకతపై విస్తృతంగా అవగాహన

## నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పోలీసులు



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** మహిళల రక్షణకవచం 'శక్తి' యాప్ అని, ప్రతి మహిళ ఫోన్లో శక్తి యాప్ ఉండాలని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సూచించారు. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ శక్తి యాప్ టీం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్ నందు విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలన్నారు. ఈ సందర్భంగా మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సందీప్, నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ శక్తి టీమ్ ఏఎస్ఐ సుబ్బరాజు, హెచ్‌సి శామ్యూల్, పిసీలు యద్దల శ్రీనివాసులు, రంగయ్య, ఉమెన్ పీసీ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# శనగ, కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో రైతులు సాగు చేసిన శనగ, కంది ఉత్పత్తులను ప్రభుత్వ కనీస మద్దతు ధరకు అమ్ముకొనుటకు వీలుగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి రవి కుమార్ కుమార్ తెలియజేశారు. సోమవారం విరువూరు రైతు సేవ కేంద్రంలో ఏర్పాటుచేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ సహాయకులు శారద ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించుటకు ముఖ్యఅతిథిగా మార్క్ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పవన్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్క్ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు పండించిన పంట ఉత్పత్తులకు ప్రైవేట్ మార్కెట్లో ధరలు ఆశాజనకంగా లేనట్లయితే తక్కువ ధరలకు దళారులకు అమ్ముకొని నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకున్నట్లయితే శనగ ఒక క్వింటాలుకు 5650 రూపాయలు, కంది ఒక క్వింటాలుకు 7550 రూపాయలు కనీస మద్దతు ధర లభిస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు వారు సాగుచేసిన కంది పంటను కూడా కొనుగోలు చేయవలసినదిగా మార్క్ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను అభ్యర్థించగా, ఈ కొనుగోలు కేంద్రంలో శనగలతో పాటు కందులను కూడా కొనుగోలు చేయుటకు నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి, 14 శాతం కన్నా తేమ తక్కువగా ఉన్న ఉత్పత్తులను కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకో తలచిన రైతులు ముందుగా తమ వ్యవసాయ సహాయకుని వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ నిర్వాహకులు సుధాకర్, మార్క్ఫెడ్ సిబ్బంది వేణు, రైతులు పాల్గొన్నారు.

# రూరల్‌లో స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సీపీఎం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగిన ప్రజా చైతన్య యాత్రలలో నెల్లూరు రూరల్ మండలంలో వచ్చిన స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దారు లాజరస్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరి తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్‌లు మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలో పరిష్కారం కాని అనేక సమస్యలు జనం తమ దృష్టికి తీసుకువచ్చారని ప్రధానంగా ప్రమాదకరంగా ప్రవహిస్తున్న పొట్టేపాలెంలో కలుజుకు వంతెన నిర్మించాలని, అనుమతి లేకుండా రాత్రి సమయాలలో వందలాది టిప్పర్లతో ఇసుక తోలుకొని పోయి అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారని దానిని అరికట్టాలని, దేవరపాలెంలో రాళ్లరేవు వద్ద తమ పంట పొలాల్లోకి, స్మశానానికి పోయే దారికి వంతెన నిర్మించాలని, నరసింహకొండ ప్రాంతాన్ని 7కొనేర్లను క్లీన్ చేయించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ములుమూడిలో వీదులు చిమ్మక పోవడంతో పారిశుధ్యం సమస్య తీవ్రంగా ఉందని, ములుమూడి కలుజుకు వంతెన నిర్మించాలని, కొత్త వెల్లంటి గలసమిట్ట గిరిజనుల ఇళ్ళ మధ్యలో నిర్మించిన సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలని, మొగల్లపాలెంలో పూర్తయిన షటిల్, బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలని, క్రికెట్ స్టేడియం నిర్మించాలని, మ ట్టెం పాడులో పేదల స్వాధీనంలో ఉన్న 110 ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని,




దొంతలి గ్రామంలో భూ సమస్యను పరిష్కారం చేయాలని మాదరాజ గూడూరు గ్రామంలో కట్ట కింద పేదల సాగు చేసుకుంటున్న 65 ఎకరాలను ఆన్లైన్లో ఎక్కించి రైతు భరోసా బ్యాంకు లోన్లు వచ్చేలా పరిష్కరించాలని కోరారని అన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేసేదానికి తగు చర్యలు తీసుకోవాలని నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి లాజరస్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు ఎడవల్లి రమణయ్య ముత్యాల నాగయ్య, పర్చూరు ప్రభాకర్, పాదర్తి మస్తానయ్య, గుంటి నాగరాజు, మరిమేసి కామాక్షయ్య, పాదర్థి మస్తాన్, ఎన్వీ రమణయ్య, నరసయ్య శ్రీపతి వెంకట శేషయ్య కోటపూడి సుబ్రహ్మణ్యం, పసల వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను పురస్కరించుకొని పేదలకు బట్టలు పంపిణీ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆల్తుర్తి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ఖాదర్ బాషా రంజాన్ పండుగను పురస్కరించుకుని ముందస్తుగా పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రెండు పండుగలు ముఖ్యమన్నారు. ఒకటి బక్రీద్, మరొకటి రంజాన్.. బక్రీద్ త్యాగానికి ప్రతీక కాగా, రంజాన్ దాన ధర్మాలకు ప్రతీక అన్నారు. కావున రంజాన్ పండుగను పురస్కరించుకుని వారం ముందుగానే తమ గ్రామంలో పేదలకు బట్టలు పంపిణీ (జకాత్) చేశామన్నారు. అలాగే పండుగ రోజు బిర్యానీ పొట్లాలతోపాటు, మిఠాయిలు పంచుతామన్నారు. గ్రామంలో సుమారు వంద మంది పేదలకు బట్టలు పంచినట్టు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని గత పదేళ్ల నుంచి తూచా తప్పకుండా చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా కుటుంబ సభ్యులు, మస్జీద్ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజలారా తస్మాత్ జాగ్రత్త



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల ప్రజలకు వ్యాపార సోదరులు బిట్రగుంట ఏస్ఐ బోజ్య నాయక్ పలు సూచనలు చేశారు. ఇటివల కాలంలో కొందరు వ్యక్తులు ప్రజలను వ్యాపారస్తులను బురిడీ కోట్టిస్తున్నారని తెలిపారు. రోజు రోజుకు ఒక కొత్త మోసంతో కష్టపడకుండా ఏ విధంగా డబ్బులు సంపాదించాలని ఈ టెక్నాలజీని వాడుకొని కొందరు దొంగలు 'ఫోన్ పే' గూగుల్ పేలో డబ్బులు లేవు ఫోన్ పే చేయండి అని చెప్పి, కొంత నగదును స్కానర్ ద్వారా నెంబర్ ద్వారా ఫోన్ పే చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా మాటల్లో పెట్టీ పరిగెత్తి పారిపోతున్నారు. అపరిచితులకు ఎవరికీ కూడా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా నగదు పంపవద్దు అని సూచించారు.

## వ్యవసాయ కళాశాలకు భూమి కేటాయించవద్దని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని సున్నంవారిచింతల గ్రామంలో గల సర్వేనెంబర్ 152ఏలో వంద ఎకరాల మేతపోరంబోకు భూమిని ఉదయగిరి ఎంజీఆర్ ప్రభుత్వ వ్యవసాయ కళాశాలకు కేటాయించవద్దని సోమవారం గ్రామస్తులు తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ భూమిలో తమ పూర్వం నుంచి మూగజీవాలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించి ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా కళాశాలకు కేటాయించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ విషయమై గతంలో కూడా వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదన్నారు. కళాశాలకు భూమిని కేటాయిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## ట్రాప్ కెమెరాల చోరీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి బీట్ పరిధి దిరిశనమాను బండ ప్రాంతంలోని నీటికుంట వద్ద ఏర్పాటు చేసిన నాలుగు ట్రాప్ కెమెరాలు చోరీకి గురైన సంఘటన సోమవారం వెలుగుచూసింది. అటవీ ప్రాంతంలో జంతువుల, వేటగాళ్ల కదలికలను తెలుసుకునేందుకు ఇటీవల ఉదయగిరి అటవీ శాఖ పరిధిలోని పలు ప్రాంతాల్లో అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతానికి వేటకు వెళ్లిన వారు ఈ కెమెరాలను చోరీ చేసి ఉంటారని అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై రేంజ్ అధికారి బీఎన్‌కు మారరాజాను వివరణ అడగ్గా కెమెరాలు చోరీ అయ్యింది వాస్తవమేనని, పోలీసులకు పిర్యాదు చేశామని తెలిపారు.

## ఎస్టీవో బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఉప ఖజానాధికారిగా షేక్ ఉస్మాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటగిరి ఉప ఖజానా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న ఆయన పదోన్నతిపై ఉదయగిరి ఎస్టీవోగా నియమితులు కావడంతో సోమవారం బాధ్యతలు చేపట్టారు.

## అరకు కాఫీ స్టాళ్ల ప్రారంభోత్సవంలో బీద



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పార్లమెంటు ప్రాంగణంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, వాణిజ్య, పరిశ్రమలు శాఖ మంత్రి పియూష్ గోయల్ చేతుల మీదుగా అరకు కాఫీ స్టాళ్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు రామ్మోహన్ నాయుడు, ఎంపీలు సీఎం రమేష్, భరత్, బీద మస్తాన్ రావు యాదవ్ పాల్గొన్నారు.

# రానున్న 3నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో రానున్న మూడు నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తామని స్తానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆత్మకూరులో పెద్దఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తల ఆత్మీయసమావేశం, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలోని విపిఆర్‌ఫౌండేషన్ ద్వారా 150మంది దివ్యాంగులకు 60లక్షలరూపాయల విలువగల ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆత్మీయ సమావేశంలో, విలేకరుల సమావేశంలో మంత్రి రామనారాయణరెడ్డి ప్రసంగించారు. మండల కేంద్రమైన సంగంలో ఐటిఐ కాలేజిని ప్రారంభిస్తామని, బిసిబాలికల గురుకుల కళాశాల భవనాల నిర్మాణానికి శంఖుస్థాపనగావిస్తామని, ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను 200పడకల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయిస్తామని, ఈకార్యక్రమాలకు మంత్రులు నారా లోకేష్‌బాబు, సత్యకుమార్‌యాదవ్‌లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాబివృద్ధి, అన్నివర్గాల ప్రజలసంక్షేమం లక్ష్యంగా ప్రత్యేకంగా కృషిచేస్తున్నానని ఆనం వెల్లడించారు. సంగంలో ఐటిఐకి భవనాలు లేనందున ల్యాంకోగ్రూప్‌ఆఫ్‌కంపెనీస్ చైర్మెన్ లగడపాటి రాజగోపాల్ తన తండ్రి జ్ఞాపకార్థం 8కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాలను ఐటిఐ కోసం ప్రభుత్వానికి అప్పగించారని రామనారాయణరెడ్డి వివరించారు. ఈ భవనాల్లో ఐటిఐని ప్రారంభిస్తామన్నారు. వైద్య, ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్‌ను 200పడకల హాస్పిటల్‌గా ప్రకటింపజేస్తామని, ప్రతిఏటా 50పడకలవంతున అభివృద్ధి చేస్తామని ఆయన వెల్లడించారు. ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌కాలేజిలో తాత్కాలికంగా ప్రారంభించిన బీసీ బాలికల గురుకుల పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి కళాశాలగా అప్‌గ్రేడ్ చేయించానని, ఈకాలేజి భవనాల నిర్మాణాలకు శంఖుస్థాపనగావిస్తామని ఆనం తెలిపారు. మున్సిపల్ శాఖ నుండి ఆత్మకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు 53కోట్ల రూపాయలు మంజూరిచేయించానని, మంత్రులు నారాలోకేష్‌బాబు, పొంగూరు నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల ద్వారా పనులు ప్రారంభింపజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో కృషిచేస్తున్నామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. తమవంతుగా ఆత్మకూరు అభివృద్ధికి సహకరిస్తామని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసమండలి సభ్యులు బీద రవిచంద్ర, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కంచర్ల శ్రీహరినాయుడు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, ఆర్డీవో భూమిరెడ్డి పావని, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, తహశిల్దారు వి.సుధీర్, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, పలువురు అధికారులు, ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల



తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, తుమ్మల చంద్రారెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, వేలూరు కేశవచౌదరి, తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, గోపారం వెంకటరమణమ్మ, కేతా వేణుగోపాల్‌రెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, మద్దినేని నారాయణ, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పల్లవోలు జయాకర్, మాదాల మస్తాన్‌నాయుడు, షేక్ సర్దార్, సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ గౌస్ బాషా, మాదాల మస్తాన్‌నాయుడు, మాదాల శ్రీనివాసులునాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, మునగపాటి సునీతాసుబ్బరాజు, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, కొర్రపాటి మంజులానాయుడు, అబ్బూరు రమేష్‌నాయుడు, రావి లక్ష్మినరసారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి యావజ్జీవ శిక్ష

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** మూడో తరగతి చదువుతున్న ముక్కు పచ్చలారని పదేళ్ల పసిపాపపై అమానుషంగా లైంగిక దాడికి పాల్పడినాడని నమోదైన కేసులో నిందితుడు సూరిరెడ్డి సుబ్రహ్మణ్యంపై ఆరోపణలు సాక్షాదారాలతో రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదుతోపాటు వివిధ సెక్షన్ల కింద 22,500 రూపాయల జరిమానా విధిస్తూ నెల్లూరు ఫోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు సుబ్రహ్మణ్యం సైదాపురం మండలం చాగనం గ్రామ వాసి. బాధిత బాలిక తండ్రి సమీప గ్రామం జస్లాపురంలోని ఒక కంపెనీ వాచ్మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో2021 ఏప్రిల్ 29న యధావిధిగా వాచ్మెన్ విధులకు వెళ్ళినాడు. అదేరోజు ఉదయం 11 గంటల సమయంలో బాధిత బాలిక, ఆమె సోదరి ఆరుబయట చెట్టు కింద ఆడుకుంటూ ఉండినారు. ఇంట్లో పెద్దవాళ్లు లేని విషయం గమనించిన నిందితుడు సుబ్రహ్మణ్యం కామ వాంఛతో బాధిత బాలికను మాయ మాటలు చెప్పి సమీపంలోని జామాయిల్ తోటలోకి తీసుకెళ్లినాడు. అక్కడ ఆ పసిపాపపై అమానుషంగా లైంగిక దాడికి పాల్పడినాడు. దీనితో పసిపాప వేసిన కేకలతో నిందితుడు పారిపోయినాడు. తరువాత లైంగిక దాడితో తీవ్ర రక్త గాయాలతో ఇంటికి వచ్చిన బాధిత బాలికను ఆమె తల్లి సంఘటన గురించి ప్రశ్నించగా నిందితుడు సుబ్రహ్మణ్యం చేసిన అమానుషాన్ని బాధిత బాలిక వెల్లడించింది. జరిగిన సంఘటనపై బాధిక తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ అనంతరం నిందితుడు సుబ్రహ్మణ్యం పై కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం న్యాయమూర్తి పై మేర తీర్పు చెప్పారు. కేసును అప్పటి దిశ పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు.నాగరాజు దర్యాప్తు చేశారు. కేసులో కోర్టులైజన్ ఆఫీసర్గా ఏఎస్ఐ మహమ్మద్ అహ్మద్ బాదుషా వ్యవహరించారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్ వాదించారు.

# ఉగాదినాడు శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని కొలగానిసత్రం ప్రాంతంలో వెలసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం ఈనెల 30వతేదీ ఉగాదినాడు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వమించనున్నామని ఆలయ వ్యవస్థాపకధర్మకర్త, మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. 13సంవత్సరాల క్రితం రాఘవేంద్రరెడ్డి దాదాపు 2కోట్ల రూపాయల స్వంత వ్యయంతో ఆలయాన్ని సర్వాంగసుందరంగా నిర్మించి శ్రీరామానుజచినజియ్యర్‌స్వామి చేతులమీదుగా స్వామి, అమ్మవార్ల విగ్రహప్రతిష్ట జరిపారు. అప్పటినుండి రాఘవేంద్రరెడ్డి పర్యవేక్షణలో అర్చకులు గోపాల్‌స్వామి, గౌతంస్వామిలు నిత్యధూపధీపనైవేద్యాలతో నిత్య కార్యక్రమాలు, ప్రతి ప్రత్యేక పండుగల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు, స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తూ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు. ప్రతిఏటా వార్షికోత్సవాన్ని అత్యంత కోలాహలంగా నిర్వహిస్తుంటారు. ఈదపా ఉగాదినాడు త్రయోదశి వార్షికోత్సవం నిర్వహించనున్నామని రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆలయంలో ఈ సందర్భంగా నూతన తెలుగుసంవత్సరాది పంచాంగశ్రవణం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వమిస్తామన్నారు. 30వతేదీ ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ, 6.30గంటలకు అర్చనతోమాలసేవ, 7.30గంటలకు కొలువు, పంచాంగశ్రవణం, 8.30గంటలకు నివేదన, బలిహరణ, హారతి, 9గంటలకు శ్రీవారి సర్వదర్శనం, సాయంత్రం 5గంటలకు సాయంకాలఅర్చన, సాయంత్రం 6గంటలనుండి శ్రీవెంకటేశ్వరస్వామిపల్లకి రథవాహనంపై విశేషపూలాలంకరణ, సాంప్రదాయవాయిద్యాలు, సాంప్రదాయవస్త్రధారణలు, మహిళాకోలాటాలు, బాణాసంచామోతలుతో శ్రీవారి గ్రామోత్సవం జరుగుతుందని రాఘవేంద్రరెడ్డి వివరించారు. స్వామివారి భక్తులు, ఆలయ నిత్యపూజాభక్తులు ఉదయం నుండి సాంప్రదాయదుస్తులతో పాల్గొనాలని బొమ్మిరెడ్డి కోరారు. భక్తులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని రాఘవేంద్రరెడ్డి కోరారు.

# జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై ర్యాలీ




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం డాక్టర్ ఏ.స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్షయ వ్యాధి అనేది అంటువ్యాధి కాదని, ఒకరి నుండి మరొకరికి దగ్గు ద్వారా తుంపర్‌లో గాలి ద్వారా వ్యాపిస్తుంది అన్నారు. దగ్గు విపరీతంగా ఉన్నప్పుడు రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం బరువు తగ్గడం వంటి లక్షణాలు క్షయ వ్యాధి (టీబీ) లక్షణాలని తెలియజేశారు. టీవీ లక్షణాలు ఉన్న వారికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి, ఆరు నెలలపాటు మందులు ఉచితంగా సరఫరా చేయబడుతుందని తెలిపారు. ప్రజలందరూ వైద్య సిబ్బందితో సహకరించి ఈ క్షయ వ్యాధిని 2025 నాటికి పూర్తిగా నిర్మూలన చేయడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.స్వప్నతో పాటు ఏఎన్‌ఎంలు ఆశాలు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్య పరిష్కార వేదికకు 8 వినతులు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల నుండి 8అర్జీలను స్వీకరించామన్నారు. అనంతరం వారికి రసీదులను అందజేశామని అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి భాస్కర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి : అదనపు కమిషనర్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. టిడ్కో గృహాల లబ్దిదారులకు సిబిల్ స్కోర్ తక్కువగా ఉండటం, వయసు ఎక్కువగా ఉండటం వంటి వివిధ కారణాలతో బ్యాంకుల నుంచి రుణాలు అందలేదని, వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఇంకా పూర్తికాని నిర్మాణాలను పూర్తిచేసి లబ్దిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-7, హౌసింగ్-22, టౌన్ ప్లానింగ్-17, రెవెన్యూ-6, పబ్లిక్ హెల్త్-2, ఆఫ్కాస్-1, హెచ్ సెక్షన్-1, మొత్తం- 58 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డీసీపీ పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి ఆనం చొరవతో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి చొరవతో మండల పరిధిలోని సన్నువారుపల్లి రైస్‌మిల్ వద్దనున్న 15 కుటుంబాలకు సంబంధించి సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. సన్నువారిపల్లి గ్రామం నుండి ఆ నివాసాలకు గత కొంతకాలంగా విద్యుత్ సరఫరా షార్టేజ్ ఉండడంతో ఆనం వీరాభిమాని శ్రీనివాసులు, ఆ నివాసాల ప్రజలు మంత్రి ఆనంకు విన్నవించుకోవడంతో అతి తక్కువ సమయంలోనే ఏర్పాటు చేసినందుకు ఆ ప్రజలు అభినందనలు తెలియజేశారు. విద్యుత్ సమస్యను పరిష్కరించినందుకు ఆనంకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు.

# పార్కులను అభివృద్ధితో ఆహ్లాదకరమైన వాతావరణం



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదమైన ఆనందాన్ని అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం వేకువ జామునే మంత్రి నారాయణ నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్, సుబేదార్ పేట, సంతపేట, రంగనాయకులపేట, ఇసుక డొంక, ఆనకట్ట రోడ్డులోని మున్సిపల్ పాఠశాల, ఉర్దూ పాఠశాల లను సందర్శించి తిక్కన పార్కులో మీడియాతో మాట్లాడారు. ఆయా పాఠశాలల్లోని ఆటస్థలాలను పరిశీలించి, అనువైన చోట షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఉదయపు నడకదారులతో మాట మంతీ కలిపారు. రంగనాయకులపేటలోని తోపుడుబండ్ల వ్యాపారులు, టిఫిన్ అంగళ్ళ వారితో కలిసిపోయి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఉదయాన్నే ప్రజల చెంతకు చేరి వారితో మమేకమై వారికి కావాల్సిన అవసరాలు తెలుసుకుంటూ ముందుకు సాగిన మంత్రిని చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ సూచనలతో ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో ప్రతి తరగతికి ప్రత్యేక గది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో పార్కుల అభివృద్ధి, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ప్రజల అవసరాలను నేరుగా వారి ద్వారానే తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలను అన్ని పార్కులను సందర్శించామని ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. నెల్లూరులోని అన్ని మున్సిపల్ పాఠశాలలను ఆధునికరించి రాష్ట్రం లోనే ది బెస్ట్‌గా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే జూన్‌లో పాఠశాలలు రీఓపెన్ చేసే నాటికి అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. అలాగే ప్రతి పార్కులో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా వచ్చేనెలలో నగరంలోని అసంపూర్తిగా మిగిలిపోయిన భూగర్భ డ్రైనేజీ పనులు పునః ప్రారంభిస్తామన్నారు. దాదాపు 1200 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేస్తున్న భూగర్భ డ్రైనేజీ కనెక్షన్‌ను కేవలం ఒక రూపాయికే ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో కనెక్షన్ చార్జీ ఐదువేలుగా ఉండేదని తమ ప్రభుత్వం కేవలం రూపాయికి అందిస్తున్నామన్నారు. నెల్లూరు ను దోమలు లేని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ఈ విధమైన అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 'పి4 సర్వే' వార్డు సభలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయండి : కమిషనర్ సూర్యతేజ



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని అత్యంత నిరుపేదలను గుర్తించి, వారికి ఆర్థిక ఉన్నతి కల్పించేలా ప్రణాళికలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పి4 సర్వే వార్డు సభ నిర్వహణకై ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సోమవారం తెలియజేశారు. ఈ మేరకు పి4 సర్వే నిర్వహణకు నోడల్ అధికారుల నియమించుచూ ఉత్తర్వులను కమిషనర్ జారీచేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో మంగళవారం నిర్వహిస్తున్న పి4 సర్వే వార్డు సభల నిర్వహణ గురించి మొబైల్ వాహనాల ద్వారా డివిజన్ వ్యాప్తంగా ప్రచారం కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి రెండు డివిజన్లకు ఒక నోడల్ అధికారిని నియమించి సభ నిర్వహణ ఏర్పాట్లతోపాటు సభను విజయవంతంగా పూర్తి చేసేందుకు గాను పూర్తిస్థాయిలో పర్యవేక్షకునిగా విధులను కేటాయించామని తెలిపారు. ఈనెల 30వ తేదీ ఉగాది నాటి నుంచి సర్వే కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. సర్వేలో భాగంగా వార్డు సచివాలయ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి సమాచారాన్ని సేకరించాలని, ఓటీపీ ద్వారా వారి ఆధార్‌ను నిర్ధారించుకోవాలని తెలియజేశారు. సర్వే ద్వారా ఆర్థిక స్థితి, గృహంలోని మౌలిక సదుపాయాలు, తదితర వివరాలను సేకరించి ఆన్‌లైన్ చేయించాలని కమిషనర్ సూచించారు.

## వీఎస్‌యూలో జిల్లా స్థాయి వికసిత్ భారత్

# యూత్ పార్లమెంట్ 2025 ఘనంగా ప్రారంభం



వెంకటాచలం, మేజర్‌న్యూస్ : కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులని, సమాజ సేవలో వారికి కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు విద్యార్థులు అకడమిక్ పరిజ్ఞానం మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని సూచించారు. మొదటి రోజున ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుంచి 70మంది విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కామర్స్ విభాగాల విద్యార్థులతోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కోట సునీల్ కుమార్, ఆచార్య జి.విజయానంద్ కుమార్ బాబు, నెహ్రూ యువ కేంద్ర అధికారి ఏ.మహేందర్ రెడ్డి తదితరులు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు, ప్రజాస్వామ్య అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో.. ఆనం విజయకుమార్ రెడ్డి



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గం 32వ డివిజన్ నందు డైకోస్ రోడ్ సెంటర్ మజీద్-ఏ-జకరియ్యా లో సయ్యద్ ముజాఫర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనం విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ పండుగను ముస్లిం కుటుంబాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. అలాగే అల్లాహ్ దీవెనలు ప్రజలకు పుష్కలంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని తెలియజేశారు. అనంతరం ఇఫ్తార్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన 32వ డివిజన్ ముస్లిం సోదరులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ముస్లిం కుటుంబాలకు పేరుపేరున నా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 29వ కార్పొరేటర్ సత్తార్, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి అబ్దుల్ సలీం, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, జిల్లా సెక్రెటరీ ఆదిరెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, బూత్ కమిటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, నాయకులు నాగి రెడ్డి, చంద్ర రెడ్డి, మైనారిటీ నాయకులు రసూల్, జాకీర్, జుబీర్, యాశీన్, ఆరిఫ్, రఫీ, మల్కీ, ఇలియాజ్ నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్నినియోజకవర్గాల్లో కాట్వా కమిటీల ఏర్పాటు పూర్తి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయ సంక్షేమ సంఘం (ఏటికాట్వా) కమిటీలను విజయవంతంగా పూర్తిగా నియమించుకున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకట రామ్మోహన్ పేర్కొన్నారు. జిల్లాలో కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పట్టుదల, శ్రద్ధ, చొరవ, సంకల్పంలతో తమ సంఘాన్ని బలోపేతం చేసుకుంటున్నామని, తమ సంఘానికి లెజెండరీ అండ్ డైనమిక్‌లీడర్ కమతం సుబ్బారావు అని, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతులమీదుగా కాట్వా క్యాలెండర్లను, పాకెట్‌డైరీలను ఆవిష్కరించుకున్నామని, నియోజకవర్గాల వారీగా కూడా క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించుకున్నామని రామ్మోహన్ పేర్కొన్నారు. తమ యూనియన్ తరపున ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, కోర్కెల సాధన, సమస్యల పరిష్కారానికి పోరాటపటిమతో సాగుతున్నామని, దాంతోపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 35మంది మహిళా ఉపాధ్యాయినిలను సన్మానించామని, రాష్ట్రంలోనే జిల్లా కాట్వాను ప్రధమస్థానంలో నిలిపేలా సమిష్టి కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రతిభ చూపిన విద్యార్థులకు, ఇబ్బందుల్లో ఉండే విద్యార్థులకు సన్మానాలు,



ఆర్థికసాయం చేస్తున్నామని, కరోనా తదితర సమయాల్లో ప్రజలకు సాయమందించి సామాజికసేవా కార్యక్రమాలు కూడా కొనసాగిస్తున్నామని రామ్మోహన్ వివరించారు. తమ కార్యక్రమాలకు సంపూర్ణ సహకారమందిస్తున్న కాట్వా ఫౌండర్స్ కొల్లా నారాయణరావు, పేరూరి ఫణీంద్రకుమార్, ఉపాధ్యక్షులు చెన్నకేశవుల రమేష్‌బాబు, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి హరిదాసుల లీలామాధవరావు, గోపిశెట్టి బంగారురాజు, జిల్లా నాయకులు తదితరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలని రామ్మోహన్ పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు 'కంచి' ట్రస్ట్ ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన రెండు కుటుంబాలవారికి 10వేల రూపాయలవంతున 20వేలరూపాయలను శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డిప్రతినిధులు సోమవారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నాన్న విషయం తెల్సిందే. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రా రథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చుల కోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేలరూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేలరూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 19వవార్డుకు చెందిన చిలపం రామలక్ష్మమ్మ, 22వవార్డుకు చెందిన ఈగా నాగమ్మల కుటుంబాలను పరమేశ్వరరెడ్డి ప్రతినిధులు పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 20వేలరూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు పరమేశ్వరరెడ్డి అండగా ఉంటారని కూడా వారు భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజిక సేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రేషన్‌సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి : సీపీఎం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రజలకు రేషన్ సరుకులను సక్రమంగా అందించాలని, ప్రతినెలా క్రమం తప్పకుండా పంపిణీ జరిగేలా చూడాలని, అన్నీ సరుకులను అందించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు కోరారు. ఆత్మకూరులో రేషన్ సరుకులు సక్రమంగా ఇవ్వడం లేదంటూ సోమవారం సిపిఎం నాయకులు, వివిద అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు ప్రదర్శరగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించిన అనంతరం ఆర్డీవో భూమిరెడ్డి పావనికి ఒక వినతిపత్రం అందజేశారు. రేషన్ సరుకుల పంపిణీ పారదర్శకంగా జరగడం లేదని డేవిడ్‌రాజు ఆర్డీవోకు వివరించారు. రేషన్ సరుకుల పంపిణీలో అనేక అవకతవకలు ఉన్నాయని, దాంతో పేద ప్రజలు ఇబ్బందిపడుతున్నారని ఆయన వివరించారు. రేషన్‌సరుకుల వాహనం ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు వెళుతుందో తెలియడం లేదని, పనులు పోగొట్టుకొని 1వతేదీనుండి 17వతేదీ వరకు నిత్యం రోడ్లపై ఎదురు చూడాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. కొందరు డీలర్లు సరుకులు లేవు, డబ్బులు కావాలంటే వ్రేలిముద్రలు వేయమంటున్నారని, ఒక కెజి బియ్యంకు 10రూపాయలు ఇచ్చి పంపుతున్నారని ప్రజల ద్వారా తెలిసిందన్నారు. అదీగాక అన్నిరకాల సరుకులు ఇవ్వడం లేదన్నారు. ఈవిషయాలపై సమగ్రంగా విచారించి సరుకులు సక్రమంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. ఆత్మకూరు పట్టణంలో వార్డులవారీగా సరుకుల పంపిణీ వివరాలు తెలియజేసి ఆమేరకు పంపిణీ చేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మిపతి, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగమ్, ఆవాజ్ ప్రతినిధి యస్ధాని, పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సహాయ మలేరియా అధికారి వి.నాగార్జున రావు తెలిపారు. సోమవారం నెల్లూరు నగరంలోని జెవిఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని డీఎస్‌ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని నర్సింగ్ క్వార్టర్స్‌లో అనుమానిత చికున్ గునియా కేసు ప్రబలిన ప్రాంతంలో లార్వా సర్వే, పీడీపీ వర్క్, ఫీవర్ సర్వే, ఇండోర్ స్పేస్ స్ప్రేయింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో దోమ లార్వాను సేకరించి లార్వా పెరుగుదలను ప్రదర్శన ద్వారా చూపించారు సీజన్ మారుతున్న దృష్ట్యా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఫ్రైడే విధిగా పాటించాలని తద్వారా కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా



చూసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుఓలు, సీఓ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటిన్‌ను పరిశీలించిన తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని అన్నా క్యాంటిన్‌ను సోమవారం పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్రదేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో ఆత్మకూరులో అన్నాక్యాంటిన్ ఏర్పాటుచేసి పేదలకు 5రూపాయలకే భోజనం సమకూరుస్తున్న విషయం తెల్సిందే. క్యాంటిన్‌ను పరిశీలించిన చంద్రారెడ్డి అక్కడి సిబ్బందితో మాట్లాడారు. భోజన నాణ్యతను పరిశీలించారు. భోజనం ఆరగిస్తున్నవారినడిగి నాణ్యత గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు 5రూపాయలకే అన్నంపెట్టే మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, లక్ష్యం మేరకు నిర్వాహకులు భోజనం తయారుచేసి అందించాలన్నారు. క్యాంటిన్‌లో, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, భోజనానికి వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆయన సూచించారు. 5రూపాయలతో పేదల ఆకలితీర్చాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం మేరకు నిర్వాహకులు క్యాంటిన్‌ను నిర్వహించాలని చంద్రారెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మినగల్లులో మద్యందుకాణంతో ఇబ్బందులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సర్కిల్‌పరిధిలోని అనంతసాగరం మండలం మినగల్లులో తమ నివాసాలవద్ద ఏర్పాటు చేసిన రేవూరు మద్యం దుకాణంతో తామంతా తీవ్ర అసౌకర్యానికి, ఇబ్బందులకు గురవుతున్నామని ఆ గ్రామ గిరిజనకాలనీకి చెందిన మహిళలు పేర్కొన్నారు. సోమవారం సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో ఆత్మకూరులోని ఎక్సైజ్ సిఐ వెంకటరమణమ్మకు ఈమేరకు వినతిపత్రం అందజేసి తమ ఇబ్బందులను వివరించారు. గతంలో మద్యం దుకాణం రోడ్డుపై ఉంటుండేదని, ఈదపా తమ కాలనీవెనుకభాగాన ఏర్పాటు చేశారన్నారు. మద్యం సేవించినవారు తమ కాలనీమార్గాన వెళుతుండగా మహిళలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారన్నారు. మద్యం సేవించిన వారు అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ మద్యం దుకాణాన్ని తమ సమీపంలో తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అన్వర్‌బాషా, లక్ష్మిపతి, గిరిజనమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బందికి అవార్డులు




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాది గ్రస్తులకు అందించిన సేవలకు గాను ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు. సోమవారం నెల్లూరు జిల్లా క్షయ నియంత్రణ అధికారి షేక్ ఖాదర్ వలి చేతుల మీదుగా ఎంపిహెచ్‌ఈఓ మజీద్, ఏఎన్‌ఎం ఎం.సుహాసిని, ఎంఎల్‌హెచ్‌పి ఓ.వెంకటేశ్వర్లు, ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

# క్షయవ్యాధిపట్ల అవగాహన ఆవశ్యకం : డాక్టర్ బాలాజీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** క్షయవ్యాధి పట్ల అందరికీ అవగాహన ఆవశ్యకమని ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు చెందిన ఊపిరితిత్తులవ్యాధి నిపుణులు డాక్టర్ బాలాజీ పేర్కొన్నారు. సోమవారం హాస్పిటల్‌లో ఆయన అధ్యక్షతన ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత డాక్టర్లు, సిబ్బంది స్తానిక మున్సిపల్ బస్టాండు నుండి హాస్పిటల్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సోమశిల రోడ్డు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. హాస్పిటల్‌లో ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో డాక్టర్ బాలాజీ ప్రసంగించారు. క్షయవ్యాధి పట్ల అవగాహన ఉంటే నివారణా చర్యలు తీసుకోవచ్చున్నారు. క్షయవ్యాధిపట్ల అందరూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యాధి లక్షణాలను ఆయన వివరించి అలాంటి లక్షణాలున్నవారు వెంటనే వైద్యపరిక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయితే వైద్యచికిత్సలు చేయించుకోవాలని డాక్టర్ బాలాజీ కోరారు. అతిధులుగాహాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి, ఇన్‌చార్జ్ సూపర్నెంట్ డాక్టర్ మునికృష్ణులు పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఏవో శ్రీనివాసులురెడ్డి, నర్సింగ్‌సూపర్నెంట్ కృష్ణకుమారి, యునాని వైద్యుడు డాక్టర్ అబ్దుల్‌రజాక్,



వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ దత్తుప్రసాద్, డాక్టర్ సాలెహా, టిబి సూపర్‌వైజర్లు సుధాకర్, వెంకటేశ్వరరావు, ల్యాబ్‌టెక్నిషియన్ సుభహాన్, పల్మనాలజి పిజి విద్యార్థులు డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ జస్వని, డాక్టర్ గణేష్, వివిద పిహెచ్‌సిల వైద్యాధికారులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన అవసరం : డీఎం అండ్ హెచ్ఓ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని క్షయ వ్యాధి అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించారు. జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి గుప్తా పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా ఆరోగ్య కార్యాలయం లోని మీటింగ్ హాల్లో టీబీ అవగాహన సదస్సు నందు టీబీ ముక్త్ పంచాయత్ క్రింద జిల్లాలో ఎంపికైన 25 టీబీ రహిత పంచాయత్ టీబీ ముక్త్ పంచాయత్ సర్టిఫికెట్, మహాత్మాగాంధీ జ్ఞాపికను అందజేశారు. టీబీ నిర్మూలన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోని డాక్టర్లకు, హెల్త్ సూపర్వైజర్లకులకు, సిహెచ్ఓలకు, ల్యాబ్ టెక్నీషియన్లకు, లకు ఆశా కార్య కర్తలకు వారు టీవీ నిర్మూలన కార్యక్రమానికి చేసిన కృషిని గుర్తించి టీబీ కార్యక్రమ ఉత్తమ ప్రతిభ పురస్కారాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబి నిర్మూలనాధికారి డాక్టర్ ఎస్.కె ఖాదర్ వలీ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సి.అమరేంద్రనాథ్‌రెడ్డి, న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, డీపీఎంఓ డాక్టర్ రమేష్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ భవాని రామకృష్ణ మేడం, డెమో కనకరత్నం, డీఎంఓ హుస్సేనమ్మ, డీపీసీ విజయకుమార్, డీపీఎస్ శ్రావణ్ కుమార్, జాతీయ క్షయ నిర్మూలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### యువత పాలనలో భాగస్వామ్యం కావాలి

# జమిలి ఎన్నికలతో అభివృద్ధి వేగవంతం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీలో జరిగిన వికసిత భారత్ యువజన పార్లమెంటు సెమినార్‌లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. జమిలి ఎన్నికలతో పరిపాలనలో అంతరాయాలు తొలగి, అభివృద్ధి వేగవంతమవుతుందని అభిప్రాయపడ్డారు. గతంలో చంద్రబాబు నాయుడు 'విజన్ 2020' ద్వారా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారని, ఇప్పుడు 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. "హైదరాబాద్ పోయినా, మనకు చంద్రబాబు నాయుడు ఉన్నారు' అని వ్యాఖ్యానించిన ఆయన, అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేస్తామని నమ్మకమిచ్చారు. యువత ఉద్యోగాలతో పాటు దేశ భవిష్యత్తుపై ఆలోచించి, రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 మంది యువతతో యువజన అసెంబ్లీ ఏర్పాటు చేయాలని యువ మంత్రి లోకేష్ బాబు యోచిస్తున్నారని తెలిపారు. సారా వ్యతిరేక ఉద్యమంలో దూబగుంట రోశమ్మ పోరాటాన్ని గుర్తు చేస్తూ, ఎన్టీఆర్ సంపూర్ణ మద్యపాన నిషేధంతో మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. నాయకులు కేవలం ఓట్ల కోసమే కాకుండా, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ సునీత, వీఎస్‌యూ కళాశాల ప్రిన్సిపాల్ విజయ, కోట సునీల్ కుమార్, అల్లం ఉదయ శంకర్, అల్లం ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరులో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు హర్షనీయం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మల్లూరు గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం చాలా హర్షనీయమని మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ నీలం మల్లికార్జున్ యాదవ్ అన్నారు. సోమవారం మత్స్య కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు కార్యక్రమాన్ని మండల జనరల్ సెక్రెటరీ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఏ బాలసుబ్రమణియన్, ప్రోగ్రాం ఆఫీసర్స్ కే.త్రివేణి, శ్రీవిద్య, అసోసియేట్ ప్రొఫెసర్ అనుపమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ దీప్తి, డైరెక్టర్ ఎక్స్టెన్షన్ ఎన్ మాధవన్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఇన్‌చార్జ్ నీళ్ల రాంబాబు, బీఎఫ్ఎస్సీ ఫైనలియర్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమం గురించి జనరల్ సెక్రటరీ మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ద్వారా కళాశాలకు అవసరమైన సదుపాయాలు సమకూరే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. తదుపరి కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాలు గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ చందన ప్రియ, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో.. ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని కసుమూరు దర్గాలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం భక్తులతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన ఆయన, మత సామరస్యమే దేశ ఐక్యతకు బలమైన వేదిక అని తెలిపారు. ఇఫ్తార్ విందుకు ముస్లిం మత పెద్దలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని సోమిరెడ్డి పేర్కొన్నారు.

# 17.11 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు 17,11,020 రూపాయలు విలువైన సహాయనిధి చెక్కులను రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందజేశారు. ఆనం రామనారాయణ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన జీవనాధారం అని, ముఖ్యంగా ఆరోగ్యపరమైన అత్యవసర అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుంది అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిధులు అందించేందుకు ఎల్లపుడు ప్రభుత్వం,మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని మంత్రి ఆనం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### మహిళా ఆర్థిక పరిస్థితి బాగోలేదు..

# కట్టిన నగదు తిరిగి ఇవ్వండి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జనసేన పార్టీ నిర్వహించే జనవాని కార్యక్రమంలో నెల్లూరు నగరానికి చెందిన దుర్గా అనే మహిళ టిట్కో గృహం కోసం మూడు దఫాలుగా 75వేల రూపాయలను నెల్లూరు నగరం మున్సిపల్ కమిషనర్ పేరిట డీడీ తీసి గృహానికి దరఖాస్తు చేసుకుంది. అయితే గృహాలు కేటాయింపు మరింత ఆలస్యం కావడం కావడం, ఈ క్రమంలో తన బిడ్డల చదువు కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గోమతి నగర్ లో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఆమె తనకు గృహం వద్దని తాను కట్టిన నగదు తిరిగి ఇప్పించాలని ఆమె జనసేన నాయకులను కోరింది. ఏ నేపథ్యంలో జనసేన సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్ సోమవారం కార్పొరేషన్ గ్రీవెన్స్ డేలో నగర్ కమిషనర్ దృష్టికి ఆమె సమస్యను తీసుకెళ్లి ఆమె కట్టిన 75వేల రూపాయలను తిరిగి ఇప్పించేందుకు అభ్యర్థించారు. ఇందుకు స్పందించిన కమిషనర్ ఆమె నగదు ఇప్పించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్, వెంకట్రావు ప్రశాంత్‌లతోపాటు జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వేదిక అర్జీలకు ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారం : ఆర్డీవో

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావిజ్ఞప్తుల వేదిక సందర్భంగా ప్రజలనుండి అందే అర్జీల్లోని సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. సంబంధిత సమస్యలను గురించి అర్జీదారులతో చర్చించారు. వాటిని పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె వారికి తెలిపారు. ఈసంద ర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న ప్రజావిజ్ఞప్తులవేదిక కార్యక్రమంలో ప్రజలనుండి అందే అర్జీలను ప్రత్యేకంగా రికార్డుల్లో నమోదు చేస్తామని, చట్టబద్ధత ఉంటుందన్నారు. అన్ని సమస్యలను సంబంధిత అధికారులకు పంపించి రికార్డులు ఆధారంగా, అర్హతల ఆధారంగా, అనుభవం ఆధారంగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పావని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు తీసుకున్న చర్యలు తమకు తెలియజేశాక అర్జీదారులకు సమాచారం అందజేస్తామని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ, రెవిన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య, ఇరిగేషన్ ఇంజనీర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మనాభరెడ్డి, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.